

సైకిల్ యాత్రకు స్వాగతం

ప్రజాశక్తి-నెల్లూరు మీసేవ ఉద్యోగులను ఉద్యోగంలో చేర్చుకోవాలని లోకేష్ బాబు మీసేవ ఉద్యోగస్తులకు ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తిరుపతిలో ప్రారంభమైన సైకిల్ యాత్ర బుధవారం సాయంత్రం అయ్యప్ప గుడి సెంటర్ కి చేరుకుంది. ఈ సైకిల్ యాత్రకు సిఐటియు నాయకులు ఘన స్వాగతం పలికారు. సిఐటియు నాయకులు అజయ్ కుమార్, ఎం.సుధాకర్ జి నాగేశ్వరరావు మీసేవ ఉద్యోగస్తులని ఉద్యోగంలో చేర్చు కోవాలని డిమాండ్ చేశారు. యువగళం పాద యాత్రలో లోకేష్ బాబు ఇచ్చిన మాట ప్రకారం మీసేవ ఉద్యోగ స్తుల్ని ఉద్యోగంలో చేర్చుకోవాల న్నారు. మీసేవ ఉద్యోగస్తుల న్యాయమైన పోరాటానికి సిఐటియు అండగా నిలుస్తుందన్నారు.

యాత్రకు స్వాగతం పలుకుతున్న సిఐటియు నాయకులు

"పిల్లి గుడ్డిదైతే ఎలుక భరతనాట్యం చేసింది" అన్నట్లు ఉంది నెల్లూరులో పోలీసుల పనితీరు.. ఏళ్ల తరబడి గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాల బ్యాచ్‌లను చూసి చూడనట్లు వదిలేశారు.. ఇప్పుడు ముంబయ్ తరహా బ్యాచ్‌ల్లా మారి పోయారు.. ఒకప్పటి ప్రశాంత నెల్లూరు జిల్లాలో అశాంతి రాజ్యమేలుతోంది.. తమ కుటుంబ సభ్యులు బయటకు వెళ్లి మళ్లీ తిరిగి వస్తారా లేదా అనే ఆందోళన ప్రజల్లో కనిపిస్తోంది...ఇటీవల సిపిఎం నాయకులు కె. పెంచలయ్యను అత్యంత కిరాతంగా హత్య చేసిన విషయం తెలిసిందే. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి అరెస్ట్ చేసి జైలుకు పంపారు.. పోలీసులు స్పీడ్ పెంచడంతో నగరంలో నేరాలు తగ్గిపోతాయని అందరూ భావించారు.. నక్కలోళ్ల సెంటర్‌లో స్కూటర్‌కు దారి ఇవ్వలేదని డ్రైవర్, క్లీనర్‌పై అత్యంత దారుణంగా కత్తులతో దాడి చేశారు.. బుధవారం వెంకటేశ్వరపురం సెంటర్‌లో స్కూటర్‌పై నుంచి కింద పడిన వ్యక్తికి సాయం చేసినందుకు కత్తితో దాడి చేశారు... ఈ దాడులు సాధారణ మనుషులు చేసేవి కాదు. గంజాయి మత్తులో చేస్తున్నవిగా భావిస్తున్నారు...గంజాయి కేంద్రాలపై పోలీసులు దాడులు చేసిన రూపు మాపాల్సి ఉంది. ఆ పనిచేయకుండా ఏవేవో ప్రయోగాలు చేస్తున్నారు. ఇవి మంచి ఫలితాలు ఇవ్వడం లేదు...

ఈ నగరానికి ఏమైంది..!

- నెల్లూరులో మళ్లీ కత్తి పోట్లు
- పోలీసులకు నేరస్తుల సవాల్
- పెట్రేగిపోతున్న గంజాయి బ్యాచ్
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఏదీ ?

పెంచలయ్యను హత్య చేసిన దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరం రోజు రోజుకు అభివృద్ధి చెందుతోంది. కార్పొరేషన్ స్థాయికి చేరిన తరువాత విస్తరించింది. అయితే మున్సిపాలిటీ స్థాయిలో ఉన్న సమయంలో ఏర్పాటుచేసిన పోలీసు స్టేషన్లు, డివిజన్లు మాత్రమే ఇప్పటి వరకు ఉంటూ వచ్చాయి. .ప్రజలకు దగ్గర ఉండేలా ఆయా ప్రాంతాలను దగ్గరగా ఉండే పోలీసు స్టేషన్‌లకు మార్పు చేశారు. స్టేషన్ పేర్లు మార్పు చేశారు. ఇందుకోసం ప్రభుత్వం జిఒ విడుదల చేసింది.. ప్రజల సౌకర్యార్థం పోలీసు స్టేషన్లు పెరగాల్సి ఉంది. సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయడానికి కూడా నానా ఇబ్బందులు పడుతున్నారు. విఐపి తాకిడి ఎక్కువకావడంతో ప్రజలకు సేవచేయడం కన్నా విఐపి సేవలోనే పోలీసులకు సరిపోతుంది. ప్రజల జీవన విధానంలో మార్పురావడం, నగరీకరణ పెరగడంతో పోలీసుల బాధ్యతలు కూడా క్రమంగా పెరుగుతున్నాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం నగరాల్లో ప్రజలకు అందుబాటులో, సౌకర్యంగా ఉండేలా చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం గతంలో జిఒ నెంబర్ 48 విడుదల చేసింది. ఈ జిఒ ఆధారంగా పోలీసు స్టేషన్ల పరిధిలు మారాయి. నెల్లూరు నగరంలో పోలీసు స్టేషన్ల పరిధిలు తికమకగా ఉన్నాయి. ఏ ప్రాంతం ఏ పోలీసు స్టేషన్ పరిధిలోకి వస్తుందో కూడా అనేక మందికి తెలియదు. ఏ దైనా సంఘటన జరిగితే ప్రజలకు ఏ పోలీసు స్టేషన్‌కు వెళ్లాలో అర్థంకాక తికమక పడుతున్నారు. ఒక వేళ అన్యాయం జరిగిన పోలీసు స్టేషన్ వెళ్లినా ఇది మా పరిధి కాదంటూ పంపేస్తారు. అన్ని పక్కపక్కనే ఉన్నా పరిధులు మాత్రం ప్రజలకు తెలియని పరిస్థితులు ఉన్నాయి. నెల్లూరు ట్రంకురోడ్డు 1,3,4, పోలీసు స్టేషన్ల పరిధిలోకి వస్తాయి. ఈ ప్రాంతాల్లో ఏదైనా సంఘటన జరిగితే ఎక్కడకు వెళ్లాలో తెలియని పరిస్థితులున్నాయి. ఆయా పోలీసు స్టేషన్లలో పనిచేసే సిబ్బందికి పరిధిలు కూడా ఇప్పటికీ ఇబ్బందులు తెచ్చిపెడుతుంది. సులభంగా ఉండేలా జిల్లా పోలీసు అధికారులు పెట్టారు. దూరంగా ఉన్నవాటిని దగ్గరగా ఉండే పోలీసు స్టేషన్లకు కేటాయించారు. ప్రజలకు అర్థమయ్యేలా ఆయా ప్రాంతాల పేర్లు మార్పు చేశారు.

సాయం చేసిన వ్యక్తిపై కత్తితో దాడి

పోలీసులకు నేరస్తుల సవాల్..!

నెల్లూరు నగరం ఇప్పుడు గంజాయి బ్యాచ్ చేతిలో ఉంది. పదేళ్లగా దొంగలు, రౌడీలు, గుండాలు, గంజాయి బ్యాచ్‌ల చేతుల్లో పెట్టారనే విమర్శలు న్నాయి.. ఈ పలితం ఇప్పుడు కనిపిస్తోంది. ఇటీవల కాలంలో నగర పరిధిలో సుమారు 25 మంది హత్యకు గురయ్యారు. రాజకీయ నాయకులు ప్రోత్సా హంతోనే నెల్లూరు ఇలా తయారైంది. మీటింగ్‌లకు జనం కోసం నేరస్తులను ప్రోత్సహిం చారనే పేరుంది. పోలీసు అధికారులు తమ పోస్టింగులు, ప్రమోషన్ల కోసం, మంచి స్టేషన్‌ల్లో ఉద్యోగాల కోసం అధికారపార్టీ నేతలకు ఊడిగం చేశారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఎక్కడో భయం,. భయంగా ఉన్న బ్యాచ్‌లు రాజకీయాల్లో స్పీడ్ అయ్యారు. అందుకే పోలీసులంటే భయం లేకుండా పోయింది.. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు చందంగా పోలీసుల పరిస్థితి మారింది. ఇటీవల కాలంలో నగరంలో జరుగుతోన్న హత్యలు పరిస్థితికి అద్దం పడుతోంది. రూ.500 ఇవ్వలేదని ఇద్దరిని చంపి వాగులో పడేశారు.. చిల్లర డబ్బుల కోసం ఒంగోలు వెళ్లి అధికారపార్టీ నేతను హత్యచేశారు. గంజాయి వద్దు అన్నందుకు సిపిఎం నేత పెంచలయ్యను అత్యంత కిరాతంగా హత్య చేశారు. బస్సు సైడ్ ఇవ్వలేదని డ్రైవర్, క్లీనర్‌ను కత్తితో పొడిచి గాయపరిచారు. తాజాగా కింద పడిపోయిన వ్యక్తులకు సాయం చేసినందుకు కత్తితో పొడిచారు. ఈ సంఘటనలు ఏం తెలియజేస్తున్నాయో అర్థం కావడం లేదు. గంజాయి, హెరాయిన్ వంటి మత్తు పదార్థాలు తీసుకుంటేనే మనిషి రాక్షసుడులా తయారవుతారని చెబుతున్నారు. మూలాలను వెతికి పట్టుకోవాల్సిన పోలీసులు ఏవేవో ప్రయోగాలు చేస్తున్నారు. పోలీసు లాఠీలకు పవర్ ఇచ్చి, నడిపించే సమర్ధవంతమైన అధికారులుంటేనే నెల్లూరులో నేరాలు అదుపులోకి వచ్చే అవకాశం ఉంది. కొందరు పోలీసుల అధికారులకు ప్రజలతో సంబందాలు లేకుండానే విధులు నిర్వహిస్తున్నారు. ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయపార్టీ నేతలతో కలిసి ఒక ఉద్యమంగా మారకద్రవ్యాలపై ఉద్యమిస్తేనే గంజాయి బ్యాచ్ ఆగడాలు కట్టి పరిస్థితులుంటాయని ప్రజలు అంటున్నారు. ప్రభుత్వ, పోలీసు అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

అల్లరి మూకల చేతిలో గాయపడ్డ సిటీ బస్సు డ్రైవర్, క్లీనర్

పెంచలయ్య ఆశయం గొప్పది..

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు డి.రమాదేవి

పెంచలయ్య సతీమణిని ఓదారుస్తున్న రమాదేవి

ప్రజాశక్తి-నెల్లూరు

తన పాటలతో.. డప్పు వాయిద్యంతో యువతలో గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలకు బానిసలు కారాదంటూ చైతన్యపరుస్తూ స్ఫూర్తి వంతమైన సందేశాన్నిస్తున్న ప్రజానాట్యమండలి కళాకారుడు కె.పెంచలయ్య ఆశయం గొప్పదని, చరిత్రలో నిలిచిపోతారని ,కేంద్ర కమిటీ సభ్యులు, డి. రమాదేవి అన్నారు. బుధవారం కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు ఆర్‌డిటి కాలనీలో సిపిఎం నెల్లూరు రూరల్ కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ నిర్వహించారు. సభకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.పెంచలనర్సయ్య అధ్యక్షత వహించారు. రాష్ట్రంలోని యువతకు గంజాయికి వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ప్రాణాలు కోల్పోయిన పెంచలయ్య జీవితం ఒక స్ఫూర్తిదా యకంగా మారిందన్నారు. గతంలో సారాయి వ్యతిరేక ఉద్యమం నిర్వహించిన దూబగుంట రోశమ్మ ప్రపంచ వ్యాప్తంగా ఏ విధంగా గుర్తింపు పొందినదో.. అంతటి స్థాయికి గంజాయికి వ్యతిరేకంగా పోరాటం చేసిన ప్రాణాలు కోల్పోయిన పెంచలయ్య గుర్తింపు పొందారన్నారు. కళాకారుడు నిజానికి పెంచలయ్య మరణిం చలేదని.. ఆయన ఓ అమరజీవి అన్నారు. ప్రతి ఒక్కరూ అటువంటి వ్యక్తిని స్మరించుకుంటూ, గంజాయి, డ్రగ్స్, మాదకద్ర వ్యాలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని జిల్లాను గంజాయి, డ్రగ్స్ , మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దాలని పిలుపు నిచ్చారు. ఆ విధంగా జిల్లాను తీర్చిదిద్దిన రోజు పెంచలయ్యకు మనం అర్పించే నిజమైన నివాళి అన్నారు. సాధారణమైన వ్యక్తి అయినప్పటికీ అతి తక్కువ కాలంలో అసాధారణమైన జీవితాన్ని గడిపి.. మనిషి అన్నవాడు ఎలా జీవించాలో ఆచరణ చేసి సమాజానికి చూపించారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ , సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మాదాల వెంకటేశ్వర్లు ఎం. మోహన్‌రావు, కె.అజయ్‌కుమార్, ఎం.పుల్లయ్య, ఎస్‌కె రెహనాబేగం, గోగుల శ్రీనివాసులు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్, సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, నాయకులు జి.నాగేశ్వరరావు, శివకుమారి, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, రూరల్ మహిళా సంఘం కార్యదర్శి ఎస్‌కె షాహినా బేగం, సిపిఎం రూరల్ కమిటీ సభ్యులు ఒంగోలు సుధీర్, జక్కావెంకయ్య కాలనీ కార్యదర్శి మౌళీ, 24వ డివిజన్ శాఖ కార్యదర్శి సురేష్, ఆర్‌డిటి కాలనీ శాఖ కార్యదర్శి రాజ, జనసేన నాయకులు గనుకుల కిషోర్, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు కేసి పెంచలయ్య, కె.వి.ఎస్ జిల్లా నాయకులు రఘురామయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శేషయ్య, ఏమేలు,విజయ్‌కుమార్, ఎస్‌సి,ఎస్‌టి నాయకులు కుడుముల సుబ్బారావు, డివైఎఫ్ఐ నాయకులు బి.పి.నరసింహా, జి.చైతన్య,రఫీ, సురేష్, జనార్ధన్, లోకనాథం, పెంచలయ్య, సుధాకర్, ఖలీల్ పాల్గొన్నారు.

పెంచలయ్య కుటుంబాన్ని ఆదుకుంటాం : శ్రీధర్‌రెడ్డి

కూటమి ప్రభుత్వం గంజాయి మూకలను ఉక్కుపాదంతో అణిచివేస్తుందని ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు ఆర్‌టిడి కాలనీకి వచ్చిన ఆయన పెంచలయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అదే ప్రాంతంలో ఏర్పాటు చేసిన పెంచలయ్య సంతాప సభలో పాల్గొన్నారు. మృతుడు పెంచలయ్య కుటుంబానికి సిపిఎంతో కలిసి తాను అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వం నుంచి ఆ కుటుంబాన్ని ఆదుకొనేందుకు తన శక్తి మేరకు కృషి చేస్తానన్నారు. ఆన వెంట సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు అరవ శ్రీనివాసులు, బిజెపి నాయకులు యరబోలు రాజేష్, జనసేన నాయకులు గునుకుల కిషోర్ పాల్గొన్నారు.

పెంచలయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు

ఇద్దరిపై కత్తులతో దాడి

పోలీసుల విచారణ

ప్రజాశక్తి-నెల్లూరు

వెంకటేశ్వరపురం సెంటర్ విజయాపాలడైరీ సెంటర్ ప్రాంతంలో బుధవారం సాయంత్రం మద్యం మత్తులో ఉన్న ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మరో ఇద్దరు వ్యక్తులపై కత్తులతో దాడికి పాల్పడి పారిపోయారు. స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మద్యం మత్తులో ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు కిందపడిపోవడంతో అయ్యో కింద పడ్డారంటూ పక్కనే ఉన్న మరో ఇద్దరు వ్యక్తులు పైకి లేపే ప్రయత్నం చేశారు. అంతే ఒక్కసారిగా రోడ్డుమీద పడిన వారు తమను పైకి లేపుతున్న వారిపై కత్తులతో దాడి చేసే ప్రయత్నం చేశారు. ఊహించని విధంగా కత్తులతో దాడి చేయడాన్ని గుర్తించిన ఇద్దరు వ్యక్తులు తేరుకొనే సమయానికి అదే ప్రాంతంలో సైకిల్‌పై పూలు విక్రయిస్తు జీవనం సాగిస్తున్న బాబు అనే వ్యక్తి కాలు తొడభాగంలో కత్తితో గుర్తు తెలియని వ్యక్తులు పొడిచి పారిపోయారు. ఈ ఘటన చోటు చేసుకున్న ప్రాంతంలో ఉన్న దుకాణదారులు దాడికి పాల్పడిన వారిని పట్టుకొనేందుకు కత్తులతో బెదిరించి వెళ్ళినట్లు తెలుస్తుంది. ఈ సమాచారం తెలిసిన పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.



గాయపడ్డ బాబు

హామీలను అమలు చేయాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

వేతనాలు పెంచుతామని అంగన్‌వాడీలకు సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు మండల కా ర్యదర్శి మారుబోయిన రాజా డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నరుకూరు సిఐటియు కార్యాల యంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాజా, సిపిఎం శాఖ కార్యదర్శి బండి శౌరి మాట్లాడుతూ అంగన్వాడీ మెయిన్ సెంట్రల్ గా అప్డే ట్ చేసిన 4687 మినీలకు మెయిన్ వర్కర్లతో సమానం గా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మిగిలిన 1810 మినీ సెంటర్లలో మినీ వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలేక్షేన్ ఇచ్చి మెయిన్ సెంటర్లుగా అప్డే ట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 12న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు.

హక్కుల పరిరక్షణకు కృషి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మానవ హక్కుల పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై వుం దని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఎపి రాష్ట్ర కో ఆర్డి నేటర్ చౌహన్ లక్ష్మణ్ సింగ్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అంధుల పాఠశాల, చిల్డ్రన్స్ హోమ్ లో చిన్నారు లకు పండ్లు, బిస్కెట్స్, పెన్నులు పంపిణీ కార్యక్రమం జరిగింది. హ్యూమన్ రైట్స్ అసోసియేష న్ ప్రతినిధులు చౌహన్ లక్ష్మణ్ సింగ్, పాట్రాన్ శ్రీనివాస రావు, అధ్యక్షులు శ్రీకాంత్, సెక్రటరీ ఎంబేటీ వెంకటేశ్వ ర్లు, పల్లం సౌభాగ్యమ్మ పాల్గొన్నారు.హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ప్రతినిధు లు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన

ప్రజాశక్తి -గుడ్లూరు వ్యవసాయాన్ని రైతులు లాభసాటిగా మార్చుకోవాలని ఎఒ బి రవికుమార్ తెలిపారు. గుడ్లూరు ఒకటో సచివాలయం పరిధిలో స్థానిక రైతు సేవ కేంద్రంలో పురం గుడి కార్యక్రమం సందర్భంగా గుడ్లూరు రైతులతో అవగాహన సదస్సు బుధవారం జరిగింది. రబీ సీజన్‌లో సాగు చేసే పంటల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. వ్యవసాయ సహాయకులు సుధారాణి రైతులు పాల్గొన్నారు.

కందుకూరు :మండలంలోని మాచవరం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.కషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు. గ్రామంలో డ్రమ్ సీడర్ ద్వారా సాగు చేస్తున్న వరి పైరును పరిశీలించారు. విత్తనాలను విత్తే ముందు కార్బెండజిం తో విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా వచ్చే కలుపు సమస్య నివారణకు నామిని గోల్డ్ వంటి కలుపు నివారణ మందులను వాడుకోవచ్చని తెలిపారు.ఎంపిటిసి కోటేశ్వర రావు, రైతు చిరంజీవి రెడ్డి, శాస్త్రవేత్తలు వెంకటేశ్, వినోద్ వ్యవసాయ సహాయకులు జగదీష్, ప్రకతి సేద్య సిబ్బంది.

వైద్య శిబిరానికి స్పందన

ప్రజాశక్తి-నెల్లూరు :ప్రజల ఆరోగ్య అవగాహన పెంపొందించేందుకు మెడికవర్ హాస్పిటల్ వైద్యబృందం పొదలకూరులోని కాకతీయ డిగ్రీ కళాశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన కనిపించింది. ఈ శిబిరంలో కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, హీమ టాలజీ ఆంకాలజీ విభాగాల నిపుణుల ఉచిత కన్సల్టేషన్‌తో పాటు ఎత్తు, బరువు, జిఆర్‌బిఎస్, ఈసిజి, పాప్స్‌మియర్ (స్త్రీలకు), డాక్టర్ కన్సల్టేషన్ వంటి పలు పరీక్షలు నిర్వహించారు. సీనియర్ కన్సల్టెం ట్ జనరల్ ఫిజిషియన్ డయా బెటాలజిస్ట్ డాక్టరు పి. విజయ్ కుమార్,మాట్లాడుతూ గుండె సంబంధిత వ్యాధులు చాలాసార్లు లక్షణాలు కనబడకుండానే ఉంటాయ న్నారు. అందుకే చిన్న మార్పులనైనా సీరియస్‌గా తీసుకుని సమయానికి పరీక్షలు చేయించు కోవాల న్నారు.మెడికవర్ హాస్పిటల్స్ డాక్టర్ పి.రాశి రెడ్డి, ఫిజిషియన్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి -కందుకూరు :అంగన్‌వాడీల వేతనాలుపెంచాలని, మినీసెంటర్లను మెయిన్ సెంట్రల్ గా మార్చాలని కందుకూరు ప్రాజెక్ట్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎస్.కె రహమతున్నీసా సరస్వతి సిఐటియు పట్టణ నాయకులు ఎస్ ఎస్ఎ గౌస్ రమేష్ అర్జీ అందజేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

టిడిపికి వైసిపి సవాల్..!

- -మేయర్‌కు మద్దతుగా వ్యూహం
- -వైసిపి నేత టచ్‌లో కార్పొరేటర్లు
- -రంగంలోకి నారాయణ, కోటంరెడ్డి
- -క్యాంప్‌నకు తరలించే ప్రయత్నాలు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

మేయర్ స్రవంతికి వైసిపి మద్దతు లభించినట్లు సమాచారం.. తమకు, ఆమెకు ఎలాంటి సంబంధం లేదని లేదని ప్రకటించిన ఆపార్టీ నేతలు ఆమెకు మద్దతుగా నిలవాలని చూస్తున్నట్లు సమాచారం..ఈనెల 18న మేయర్ స్రవంతిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టనున్నారు.నిన్నటి వరకు ఒంటరిగా ఉన్న మేయర్‌కు వైసిపి నాయకులు మద్దతు పలికినట్లు ప్రచారం జరుగుతోంది. నగరానికి చెందిన ఆపార్టీ నేత వ్యూవరచన చేసు న్నట్లు తెలుస్తోంది.. తమకు 10 మంది కార్పొరేటర్లు టచ్‌లో ఉన్నారనే ప్రచారం చేస్తున్నారు. దీంతో ఒక్కసారిగా టిడిపి శిబిరంలో అలజడి నెల కుంది. మంత్రి పి. నారాయణ, ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రంగంలోకి దిగినట్లు సమాచారం. టిడిపికి సపోర్టు చేస్తున్న కార్పొరేటర్లను క్యాంప్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం...

రాజకీయాలు ఎప్పుడు ఎలా మారుతాయో తెలియడం లేదు. నిన్నటి వరకు మేయర్ స్రవంతి ఏ పార్టీకి సంబంధం లేదని ప్రచారం జరిగింది. వైసిపి నాయకులు తమకు మేయర్‌కు ఎలాంటి సంబంధం లేదని, తమ పార్టీ కాదని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్దన్‌రెడ్డి మీడియా ముందు ప్రకటించారు. ఇటీవల మేయర్ భర్త జయవర్ధన్ కోటంరెడ్డి సోదరులు టార్గెట్‌గా మీడియాలో మాట్లాడారు. ఆయన వెనుక వైసిపి పెద్దలున్నారని ప్రచారం జరుగుతోంది.. వైసిపి కేంద్ర కార్యాలయం నుంచే జయవర్ధన్‌కు సహకారం అందిందని తెలుస్తోంది. మేయర్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని కార్పొరేటర్లు జెసికి నోటీసులు జారీ చేశారు. కలెక్టర్ వచ్చిన తరువాత ఈనెల 18న అవిశ్వాస తీర్మానానికి సంబంధించి కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. తొలి నుంచి మేయర్‌కు మద్దతు ఇవ్వాలా వద్దా అనే చర్చ వైసిపిలో సాగుతోంది. స్రవంతి దిగిపోతే డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మేయర్‌గా వచ్చే అవకాశముంది. మేయర్ ఎన్నికల జరగకుండా రూప్‌కుమార్ కొనసాగుతారనే ప్రచారం సాగింది. అధినేత చంద్రబాబు నాయుడు దీనికి ఒప్పుకోలేదని తెలిసింది. మేయర్‌గా దేవరకొండ సుజాత ఉంటుదని కొద్ది రోజులు రూప్ మేయర్‌గా కొనసాగుతారని సమాచారం. మాజీ మంత్రి పి. అనిల్‌కుమార్‌యాదవ్ మేయర్‌గా రూప్‌కుమార్ అవకాశం దక్కకూడదనే ఉద్ధేశ్యంతో వ్యూవహరచన చేస్తున్నారు. అందులో భాగంగా వైసిపికి అవసరమైన ఐదుగురు కార్పొరేటర్లకు బేరాలు పెట్టినట్లు సమాచారం. మైనింగ్ డాన్లు, కొందరు బడా వ్యాపారులు డబ్బుతో కార్పొరేటర్లను కొనుగోలు చేయడానికి సిద్ధమైనట్లు తెలిసింది. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వైసిపి 54 కార్పొరేటర్లును గెలుచుకుంది. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో టిడిపికి 42 మంది మద్దతు ఉన్నట్లు తెలుస్తోంది. వీరిలో 10 మంది వైసిపితో టచ్‌లో ఉన్నారని ప్రచారం సాగుతోంది. ఇందుకోసం పెద్ద ఎత్తున ముడుపులు ముట్టినట్లు సమాచారం. మేయర్ అవిశ్వాస తీర్మానంపై ఉత్కంఠ నెలకొంది. ఈ విషయంపై మంత్రి పి.నారాయణ, ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సీరియస్‌గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎవరైనా ప్రలోభాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని నాయకులు హెచ్చరిస్తున్నారు. మేయర్ ఎన్నికపై ఏం జరుతుందో అనే ఆందోళన నెలకుంది..

పి స్రవంతి, మేయర్

టిడిపి క్యాంప్ రాజకీయం...!

టిడిపి కార్పొరేటర్లు తమతో 10 మంది టచ్‌లో ఉన్నారనే ప్రచార నేపథ్యంలో టిడిపి నేతలు క్యాంప్ పెట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఆదివారం గోవా లేదా మరోక ప్రాంతానికి తరలించి 18 ఉదయం నేరుగా కౌన్సిల్‌కు తీసుకొచ్చాలా ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఏ ఒక్కరు వైసిపి ఉచ్చులో పడకుండా ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మంత్రి పి. నారాయణ చూస్తున్నారు. కొందరు వ్యక్తులు కార్పొరేటర్ల పోన్‌చేసి బెదిరింపుకలు దిగినట్లు తెలియడంతో టిడిపి నేతలు సీరియస్ అయ్యారు. ఎవరు బెదిరించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్పొరేటర్ల మంచి డిమాండ్ పెరిగింది. ఇదే క్రమంలో కార్పొరేటర్లకు పెద్ద ఎత్తున ముట్టచెప్పేందకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఏం జరుగుతుందో చూడాలి. మేయర్ దంపతులు వైసిపి ఆహ్వానం పలకనున్నట్లు సమాచారం.

సర్వేపల్లిలో వైసిపి ర్యాలీ

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

మెడికల్ కాలేజ్‌ల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి , నాయకులు, కార్యకర్తలు బుధవారం నిర్వహించిన కార్యక్రమం భారీగా జరిగింది. పెద్దఎత్తున జనం తరలివచ్చారు. ఆపార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. భారీగా తరలివచ్చి, .కోటి సంతకాల ర్యాలీ ముందు వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. ర్యాలీలో పాల్గొన్న వారందరికీకాకాణి పూజిత, కాకాణి గోవర్ధన్ రెడ్డి. హ దయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

సబ్సిడీపై విత్తనాలు

ప్రజాశక్తి - నెల్లూరుప్రతినిధి

దిత్వా తుపాన్ కారణంగా దెబ్బతిన్న రైతులకు 80 శాతం సబ్సిడితో విత్తనాలు ఇవ్వనున్నట్లు ఎంఎల్ఎ సోమిరెడ్డిచంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. బుధవారం. మనుబోలులో సబ్సిడీపై విత్తనాల సరఫరా ప్రక్రియను ప్రారంచి, ఆయన విత్తనాలు పంపిణి చేశారు. కెఎన్ఎం వెరైటీ 25 కిలోల బస్తా రూ.215కే సరఫరా చేస్తున్నామన్నారు. రైతులకు ఎపి సీడ్ కార్పొరేషన్ ద్వారా నాణ్యమైన విత్తనాల పంపిణీ చేస్తున్నామన్నారు. అన్నదాతలకు జరిగిన నష్టాన్ని తెలియజేసిన వెంటనే స్పందించిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడికి ధన్యవాదములు తెలిపారు.

టాస్క్ ఫోర్స్ బృందాలకు ఐజి సూచనలు

ప్రజాశక్తి -నెల్లూరు :జిల్లాలోని స్పెషల్ టాస్క్ ఫోర్స్ బందాలకు గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, ఎస్పి డాక్టర్.అజిత వేజెండ్ల.పలు సూచనలు చేశారు. బుధవారం ఆయన జిల్లా వ్యాప్తంగా నేరాల నియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజాభద్రతను మరింత బలోపేతం చేయుటకు ప్రతి బందానికి ఒక ఎస్ఐ స్థాయి అధికారి ఇన్‌ఛార్జిగా ఉంటూ ఆరు స్పెషల్ టాస్క్ ఫోర్స్ బందాలను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసు వ్యవస్థను మరింత చురుకుగా, సమయస్ఫూర్తితో, సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు.ఫీల్డ్‌లో ఉన్న స్టాఫ్ ఎప్పటికప్పుడు అలర్ట్‌గా ఉండేలా సూచించారు.

టాస్క్‌ఫోర్స్ బృందాలకు సూచనలు చేస్తున్న ఐజి

ఆరోగ్య కార్డులు పంపిణీ

నెల్లూరు :ఎపి ప్రభుత్వం అనాధలకు, నిరాశ్రయులకు, సీనియర్ సిటిజన్లకు వైద్య ఆరోగ్యసేవలు అందుబాటులోకి తీసుకొచ్చే క్రమంలో డాక్టర్ ఎన్‌టిఆర్ వైద్య సేవా కార్యక్రమంలో భాగంగా అమృత ఆరోగ్య పథకం అమలు చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ వైద్య సేవా జిల్లా సమన్వయ కర్త డాక్టరు ఎన్.వి.సుధీర్‌కుమార్ తెలిపారు. ఈ జిల్లాలో ఇప్పటికే ఈపథకంలో మొదటి విడతగా 518 మందికి కార్డులు అందజేశారన్నారు. రెండవ విడతలో భాగంగా 59 మందికి ఈ పథకం వర్తింప చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు .కెలెక్టర్ హిమాన్షు శుక్లా చేతుల మీదుగా అర్హులైన లబ్దిదారులకు ఆరోగ్య కార్డులు పంపిణీ చేశారు. ఎన్‌టిఆర్ వైద్య సేవా జిల్లా సమన్వయ కర్త డాక్టర్ ఎన్.వి. సుధీర్ కుమార్,ఐసిడిఎస్ పిడి హేమా సుజన పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు ::ఆర్‌డిటీ కాలనీలో రూ. 50 లక్షల విలువ చేసే పలు అభివృద్ధి పనులకు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బుధవారం శంఖుస్థాపన చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో తాను ఏదైతే చెప్పానో ఆ మాటకు కట్టుబడి ఈ కాలనీ అభివ ద్ధికి 50 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపన చేస్తున్నామన్నారు. 2 నెలల్లో పనులు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ప్రజానాట్యమండలి కళాకారుడు కె. పెంచలయ్య గుర్తుగా ఉత్తర క్రియల రోజు రూ. 50 లక్షల రూపాయల నిధులతో అభివ ద్ధి పనులకు శంకుస్థాపన చేసామన్నారు. టిడిపి నాయకులు అరవ శ్రీనివాసులు, బిజెపి నాయకులు యరబోలు రాజేష్, జనసేన నేతలు గునుకుల కిషోర్ పాల్గొన్నారు

'పది' విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :పదో తరగతి విద్యార్థుల 100 రోజుల కార్యక్రమం, జి- ఎఫ్ ఎల్ ఎన్ 75 రోజుల ప్రణాళిక పై అవగాహన కార్యక్రమం జరిగింది. బుధవారం తోటపల్లి గూడూరు మం డ లంలోని విద్యా వనరుల కార్యాలయంలో ఈ అవగాహ న కార్యక్రమం జరిగింది. మండల వి ద్యాశాఖ అధికారి సన్నారెడ్డి వేణుగోపాల్ రెడ్డి మాట్లా డుతూ పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించేందుకు రూపొందించబడిన 100 రోజుల విద్యా ప్రణాళికను చక్కగా నిర్వహించి మండలంలో ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ప్రాథమిక పా ఠశాలల్లో 1 నుండి 5 తరగతుల వరకు విద్యార్థుల్లో వి ద్యా ప్రమాణాలను పెంచేం దుకు రూపొందించిన 75 రో జుల ప్రత్యేక కార్యక్రమం అయిన జి-ఎఫ్ఎల్ఎన్ ఉపా ధ్యాయులందరూ ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలని ఆయన సూచించారు.

శామ్యూల్‌కు సిపిఎం నివాళి

ప్రజాశక్తి - కొడవలూరు రూరల్ :తన జీవితం మొత్తం పేద ప్రజల కోసం త్యాగం చేసిన ఆదర్శకమ్యూనిస్ట్ కామ్రేడ్ సామ్యూల్ అని సిపిఎం జిల్లా నాయకులు గోనె దయాకర్ కొనియాడారు. మండలంలోని నార్త్ రాజుపాలెం సిఐటియు కార్యాలయంలో సామ్యూల్ ప్రథమ వర్ధంతి సభ బుధవారం జరిగింది. ఈ సందర్భంగా అయన చిత్ర పటానికి పలువురు సీపీఎం నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన నిత్యం పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులపై అర్జీలు రాసి అధికారులు, ప్రజా ప్రతినిధుల దష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసేవారని కొని యాడారు.సిపిఎం మండలం కార్యదర్శి షేక్ మాబాషా, సీఐటీయూ నాయకులు నరసింహా, కాంతారావు, దేవానంద్, టీడీపీ నాయకులు తువ్వరా ప్రవీణ్ కుమార్ ఉన్నారు.

శ్యామ్యూల్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

బంగారు అమ్మకాల్లో మెరుగైన సేవలందిస్తాం

ప్రజాశక్తి-ఎద్దుకేషన్: వినియోగదారుల విశ్వాసంతో బంగారం అమ్మకాల్లో మెరుగైన సేవలు అందిస్తామని, వైట్ గోల్డ్ షాపు సేల్స్ మేనేజర్ ఆనంద్ తెలిపారు. స్థానిక వేదాయపాలెం కూడలిలో బుధవారం ఆ గోల్డ్ షాప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడారు. ప్రజలు బంగారు నగలు విక్రయించాలంటే, తమ సంస్థ ఆన్ లైన్ ధర ఆధారంగా, వినియోగదారులకు నగదు అందిస్తామని తెలిపారు. కేవలం సర్వీస్ ఛార్జి మాత్రమే వేసుకున్నట్లు తెలిపారు. ప్రతినిత్యం ఆన్ లైన్ ధర ఆధారంగా బంగారు కొనుగోలు చేస్తామని తెలిపారు. తొలుత తమ వద్ద అనుసారం బంగారు టెస్టింగ్ మిషన్ ఉందని తెలిపారు. ఆ టెస్టింగ్ మిషన్ ద్వారా బంగారం ఎంత టచ్ (పర్సంటేజ్ నాణ్యత) ఉందో కనుగొంటామని అని తెలిపారు. అనంతరం ఆన్ లైన్ బంగారం ధర ఆధారంగా, బంగారం తమ సంస్థ తీసుకొని, వినియోగదారులకు నగదు అందజేస్తామని తెలిపారు. వివిధ బ్యాంకులలో, ప్రైవేటు కుదువ షాపులలో కుదువ పెట్టిన బంగారాన్ని, తమ సంస్థకు తెలియజేస్తే, బంగారం కుదువ పెట్టిన వడ్డీ కట్టి, తమ సంస్థ నగదుతో విడిపించి, ఆ బంగారం తామే ఆన్లైన్ ధర ఆధారంగా కొనుగోలు చేసి, మిగిలిన నగదు వినియోగదారులకు అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

తెల్లదోమ నియంత్రణపై శిక్షణ

ప్రజాశక్తి-మర్రిపాడు: డిసెంబర్ 12న, కె.వి.కె., నెల్లూరు, కోకోనట్ డెవలప్మెంట్ బోర్డ్, విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో జగదేవిపేట కమిటీ హాల్ లో రైతులకు శిక్షణ నిర్వహించనున్నట్లు సమన్వయకర్త డా. జి. ఎల్. శివ జ్యోతి తెలిపారు. ఆమె మాట్లాడుతూ కొబ్బరి, అరటి తోటల్లో తెల్లదోమ తీవ్ర సమస్యగా మారి దిగుబడులు తగ్గిస్తున్న నేపథ్యంలో, ఉద్యాన పరిశోధన కేంద్రం, అంబాజీపేటకు చెందిన శాస్త్రవేత్తలు ఆహ్వానించి తెల్లదోమ సమగ్ర యాజమాన్యంపై వివరించనున్నారని తెలిపారు. కార్యక్రమంలో కె.వి.కె. శాస్త్రవేత్తలు, ఉద్యానపంటల శాఖ అధికారులు పాల్గొని, రైతులు వివిధ పంటల సాగులో ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార సూచనలు ఇవ్వనున్నారు. మరిన్ని వివరాల కోసం శాస్త్రవేత్త డా. విజయ్ కుమార్ నాయక్ నెంబర్ 9490004254 సంప్రదించాలని తెలిపారు.

సర్కిల్ పరిధిలోని వారికి పోలీస్ హెచ్చరిక

ప్రజాశక్తి-ఉదయగిరి: సర్కిల్ పరిధిలోని ఉదయగిరి సీతారాంపురం దుత్తలూరు వరికుంటపాడు నాలుగు మండలాల ప్రజలకు పోలీస్ సర్కిల్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక సిఐ కార్యాలయ ఆవరణలో సర్కిల్ ఎస్ ఐ సహా సచివాలయ మహిళా పోలీసులతో సమావేశం ను సిఐ వెంకట్రావు నిర్వహించి ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ సమావేశం నిర్వహిస్తున్నామని ముఖ్యంగా రౌడీయిజం తీవ్రమైన ఆర్థిక మోసాలు భూకబ్జాలు గంజాయి సంబంధిత కార్యకలాపాలు పాల్పడే వారికి పోలీస్ హెచ్చరిక చేస్తున్నామని తెలిపారు. గంజాయి వినియోగం విక్రయం రవాణా స్వాధీనంలో ఉంచుకోవడం అనేవి చట్టరీత్యా తీవ్రమైన నేరాలు గంజాయి తాగే వారితో సంబంధాలు కలిగి ఉండటం కూడా చట్టరీత్యా నేరం అలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడంతో పాటు హెచ్చరించారు. సమాచారం కోసం సెల్ 9440700001 -9440700002 - 9440700003 - 9440700004 కు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల ఎస్ఐలు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

యువత మేలుకో పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి- ఎద్దుకేషన్: గంజాయి, వివిధ మత్తు పదార్థాల బారిన పడకుండా, యువత మేలుకో అనే నినాదంతో పోస్టర్ను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ పోస్టర్ ను బుధవారం నెల్లూరు రూరల్ డిఎస్ పి విడుదల చేశారు. ఈ సందర్భంగా డిఎస్ పి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కోరారు. గంజాయి, డ్రగ్స్ మాఫియా నిర్మూలనకై తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మత్తు పదార్థాల నిర్మూలించేందుకు ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. మత్తు పదార్థాలు విక్రయించడం, గంజాయి వినియోగించడం నేరమని, అటువంటి వాళ్ల వివరాలు తెలిస్తే, ప్రజలు 112 కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కోరారు. ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.మున్నా మాట్లాడుతూ జిల్లాలో విచ్చలవిడిగా గంజాయి వాడకం కొనసాగుతుందని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు బాషా, మనోహర్, మీరా, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

యానాదులకు అండగా ఎఆర్డి సంస్థ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: యానాదుల జీవనోపాధి మెరుగుదలకు నిరంతరం కృషి చేస్తున్న ఏ.ఆర్. డి సంస్థ సేవలు అభినందనీయమని కోవూరు తెలుగు యువత ఉపాధ్యక్షులు దొడ్డ మల్లికార్జున్ పేర్కొన్నారు. మండలంలోని కుడితిపాలెం గ్రామంలోని కాకర్ల దిబ్బ వద్ద మొంథా తుఫాన్ బాధితులకు ఏ.ఆర్. డి సంస్థ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ "2001లో స్థాపించిన ఏ.ఆర్. డి సంస్థ వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు, గూడూరు, మనుబోలు మండలాల్లో మత్స్యకారులు, యానాదుల అభ్యున్నతి కోసం అంగన్వాడి కేంద్రాలు, పాఠశాల భవనాలు, కమ్యూనిటీ హాలులు, పక్కా ఇళ్లను నిర్మించి గ్రామాల అభివృద్ధికి దోహదపడిందన్నారు. ఈ సేవ భావంతో ముందుండి నడిపిస్తున్న వ్యవస్థాపకులు బషీర్ కు మా ప్రత్యేక ధన్యవాదాలు" అని అన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు అప్పని శ్రీనివాసులు, మండల కార్యదర్శి షైక్ ఇస్మాయిల్, నీటి సంఘం డైరెక్టర్ మెట్ట శ్రీనివాసులు రెడ్డి, గ్రామ కార్యదర్శి పలుమూడి చెన్నయ్య, సెక్రటరీ ప్రసాద్, వికారు హరి పాల్గొన్నారు.

మానవ హక్కుల దినోత్సవం

ప్రజాశక్తి-కావలి: మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కులదినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఐ.సుధాకర్ రావు, అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి.విక్రం సింహ్స్, స్పెషల్ మేజిస్ట్రేట్ వరకురా హాజరయ్యారు. ఈ సందర్భంగా గా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఐ. సుధాకర్ మాట్లాడుతూ సమాజంలో మానవుని జీవితాన్ని గౌరవప్రదంగా భద్రంగా స్వేచ్ఛగా జీవించి కలిగే పరిస్థితులు కల్పించడానికి అంతర్జాతీయసమాజానికి సమాజ స్థాపనకు ఐక్యరాజ్యసమితి 1948 సంవత్సరం డిసెంబరు 10 వ తేదీ న మానవహక్కులు ప్రవేశ పెట్టారన్నారు. కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది జి. మాల్యాద్రి ఎ.జగన్ మోహన్ ఏపిపి ముదులు, లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయిప్రసాద్, లోక్ అదాలత్ మెంబర్ మాలకొండయ్య న్యాయ వాదుల సంఘం జనరల్ సెక్రెటరీ రుషి కుమార్ ఇతర సీనియర్ జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు, ప్రజలు పాల్గొన్నారు. న్యాయ వాదులు అక్కడ వున్న ప్రజలకు మానవ హక్కుల మీద అవగాహన కల్పించారు.

కోటి సంతకాలు సేకరణ విజయవంతం

ప్రజాశక్తి- ఉదయగిరి: నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకం చేపట్టిన కోటి సంతకాల మహోద్య కార్యక్రమం విజయవంతమైనట్లు వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక వైయస్సార్ సర్కిల్ లో కోటి సంతకాల సేకరణ ముగింపు కార్యక్రమం ను మండల కన్వీనర్ కొండా రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకు వచ్చిన పి పి పి విధానంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపునివ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి మోదీ రామాంజనేయులు, మాజీ, మాజీ ఎంఎంపీ చైర్మన్ ఆలీ అహ్మద్, మండల కన్వీనర్ అక్కి భాస్కర్ రెడ్డి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దస్తగిరి అహ్మద్ సీతారాంపురం మండలం కన్వీనర్ చింతలపుడి సుబ్బారెడ్డి వింజమూరు జడ్పిటిసి గణప బాలకృష్ణ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఉన్నే మొదల గురవయ్య, పెంచలయ్య నియోజకవర్గ జడ్పిటిసి సిలు ఎంపిటిసీలు సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం కావలి పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కోటి సంతకాలసేకరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. లక్షకు పైగా సంతకాలను సేకరించి వాటిని వైకాపా జిల్లా అధ్యక్షుడు కాకాని గోవర్ధన్ రెడ్డికి అందజేసేందుకు బుధవారం కావలి వైసీపీ నాయకులు ర్యాలీగా బయలుదేరారు. ఈకార్యక్రమం పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ, రూరల్ పంచాయతీ నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు.

నేరాలకు పాల్పడితే శిక్ష తప్పదు

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు సర్కిల్ పరిధిలో రౌడీయిజం, భూ కబ్జాలు, గంజాయి రవాణా-విక్రయాలు, తీవ్రమైన ఆర్థిక మోసాలపై పోలీసులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టినట్లు కోవూరు సిఐ సుధాకర్ రెడ్డి స్పష్టం చేశారు. నేరస్థులపై ఎలాంటి సడలింపు లేకుండా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసుశాఖ కట్టుబడి ఉందని కోవూరు సి ఐ సుధాకర్ రెడ్డి అన్నారు. కోవూరు సి ఐ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. గంజాయి వినియోగం, విక్రయం, రవాణా,స్వాధీనం వంటి చర్యలన్నీ ఎన్ డి పిఎస్ చట్టం కింద నాన్‌బెయిలబుల్ నేరాలు. ప్రజలను బెదిరించడం, దౌర్జన్యానికి పాల్పడటం, భూములపై అక్రమ కబ్జాలు, మోస పూరితంగా డబ్బులు దోచుకోవడం వంటి రౌడీయిజానికి తావు ఇచ్చే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనే వ్యక్తులపై రౌడీ షీట్లు తెరిచి నిరంతర నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. పునరావృత నేరాలకు పాల్పడుతున్న వారిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు పిడి యాక్ట్ కింద కేసులు నమోదు చేసి ఏడాది పాటు నిర్బంధానికి పంపుతున్నామని చెప్పారు. ఈ క్రమంలో శ్రీకాంత్ గ్యాంగ్ కార్యకలాపాలకు సంబంధించిన కేసుల్లో ముద్దాయిగా ఉన్న అంకెం రాజ తండ్రి సుబ్బారావు (34), చంద్రశేఖరపురం,పోతిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన వ్యక్తిపై పిడి యాక్ట్ కింద కేసు నమోదు చేసి డిసెంబరు 9న జైలుకు తరలించామని సుధాకర్ రెడ్డి వెల్లడించారు. ప్రజా భద్రత కోసం కఠిన చర్యలు తప్పనిసరి అవుతున్నాయని ఆయన అన్నారు. అర్ధరాత్రులు నిరుద్దేశంగా తిరిగి ప్రజా జీవనంలో అంతరాయం కలిగించే వ్యక్తులపై కూడా పోలీసులు చర్యలు తీసుకుంటారని స్పష్టం చేశారు. ఏ ప్రాంతంలోనైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చట్టాన్ని గౌరవించి నేరాల దారి పట్టకండి అని సిఐ ప్రజలకు హితవు పలికారు.

మాట్లాడుతున్న కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి

డంపింగ్ యార్డ్ తొలగించండి..

ప్రజాశక్తి -ఆత్మకూరు అర్బన్

– ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ను తొలగించాలని ఆందోళన చేపట్టారు.. బుధవారం వెంకట్రావుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని వెంకట్రావుపల్లి గ్రామస్తులు ఆందోళనకు దిగారు. చెత్తను తరలిస్తున్న వాహనాలను గ్రామస్తులు అడ్డుకుని, రాకపోకలు నిలిపివేయడానికి మార్గాన్ని జెసిబితో తవ్వించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో గురుకుల పాఠశాల వెనుక ఉన్న డంపింగ్ యార్డ్‌ను దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో ఇతర ప్రాంతానికి తరలించారు. అయితే కొత్త ప్రదేశం కాకుండా చెక్‌డాం లోతట్టు ప్రాంతంలో గత రెండు రోజులుగా చెత్త వేస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని కమిషనర్ దష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడంతో చేసేదిలేక ఆందోళన చేపట్టినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకున్న కమిషనర్ గంగా ప్రసాద్, సిఐ గంగాధర్, ఆత్మకూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్ర రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో మాట్లాడారు. ఇది తాత్కాలిక డంపింగ్ యార్డ్ మాత్రమేనని, శాశ్వత ప్రదేశం ఏర్పాటు కోసం ఉన్నతాధికారులకు ఇప్పటికే నివేదికలు పంపినట్లు కమిషనర్ వెల్లడించారు. పది రోజుల్లో ఈ తాత్కాలిక డంపింగ్ యార్డ్‌ను ఇక్కడి నుంచి తరలిస్తామని హామీ ఇచ్చారు. దీనితో అధికారుల హామీపై గ్రామస్తులు పాత ప్రదేశంలోనే చెత్తను తరలించేలా అంగీకరించడాన్ని స్వాగతించి ఆందోళనను విరమించారు.

విద్యార్థులచే క్లీన్ అండ్ గ్రీన్ .

ప్రజాశక్తి-బిట్రగుంట.: బోగోలు మండలం, కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థిని, విద్యార్థులు జేఎన్టీయూఏ అనంతపురం యూనివర్సిటీ వారి ఆదేశాల మేరకు కొండ బిట్రగుంట గ్రామంలో వారం రోజులు పాటు స్పెషల్ క్యాంపు ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పెషల్ క్యాంపులో భాగంగా మొదటి రోజు పాఠశాల, దేవాలయం, ఇతర ప్రాంతాలను క్లీన్ అండ్ గ్రీన్ గా చేసి బ్లీచింగ్ చల్లినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు గ్రామస్తులు ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఏ, కిరణ్ కుమార్, ఎన్ఎస్-ఎస్ విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

ప్రజాశక్తి-కావలి: డివిజనల్ ఎలక్టోరల్ రిజిస్ట్రే షన్ అధికారి, ఆర్.డి.ఓ. ఎం.సన్నీ వంశీ కృష్ణ బుధవారం తమ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా, ఫైనల్ పబ్లికేషన్ తర్వాత ఇప్పటివరకు చేర్చిన కొత్తఓట్ల సంఖ్య, మరణించిన వ్యక్తుల ఓట్ల డిలీషన్ వివరాలు, జరిగిన కరెక్షన్ల వివరాలను పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. తదుపరి, రాజకీయ పార్టీ ప్రతినిధులను ఎలాంటి సమస్యలున్నాయో అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా పార్టీల ప్రతినిధులు మాట్లాడుతూ వెంగళరావు నగర్ ప్రాంతంలో బౌండరీలు సరిగా లేకపోవడం వల్ల ఓటర్లను గుర్తించడం కష్టంగా ఉందని ఆర్.డి.ఓ.కి తెలియజేశారు. ఈ అంశంపై ఆర్డీవోస్పం దిస్తూ,వెంగళరావు నగర్ ప్రాంతంలోని బౌండరీలను సరైన విధంగా సరిచేసే చర్యలుతీసుకుంటా మన్నారు. ఓటర్ల గుర్తింపు లో స్పష్టత కోసం సంబంధి త పోలింగ్ స్టేషన్లకు ఓటర్ల బదిలీ ప్రక్రియను తీసుకుంటా మని హామీ ఇచ్చారు. సమావేశంలో టీడీపీ నుండి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, వైసీపీ సీనియర్ నాయకు లు కనపర్తి రాజశేఖర్, తదితరులు, కావలి తహశీల్దారు పి. శ్రావణ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డిఒ వంశీకృష్ణ

పిబిఆర్ విట్స్‌లో అవగాహన

ప్రజాశక్తి-కావలి.: విద్యార్థులలో సామాజిక స్పృహను పెంపొందించే లక్ష్యంతో జాతీయ మానవ హక్కులదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నేడు నిర్వహించారు. "ఎంపవరింగ్ ఈక్వాలిటీ బై బ్రేకింగ్ బారియర్స్" అనే అంశంపై జరిగిన ఈ సెషన్ ను కళాశాల షెడ్యూల్ క్యాస్ట్ ట్రైబ్స్ సెల్ యూనివర్సల్ హ్యూమన్ వాల్యూస్ సెల్ సంయుక్తంగా జాతీయ మానవ హక్కులదినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించాయి. కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు విద్యార్థులతో తమ నైపుణ్యంను పంచుకున్నారు.నారాయణ దారా, సీనియర్ అడ్వకేట్ మరియు విఆర్ లా కాలేజీ మాజీ ఫ్యాకల్టీ నారాయణ దారా, ఖాజా మస్తాన్ షరీఫ్, అడ్వకేట్, స్టేట్ ఇన్‌ఛార్జ్ లీగల్ సెల్ పాల్గొని ప్రసంగించారుఈ సెషన్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిబిఆర్ విట్స్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. అనిల్ కుమార్ సమానత్వం మానవ హక్కుల కీలకమైనఅంశాలపై విద్యార్థులకు జ్ఞానోదయం కలిగించే అధిక సమాచారం. ఈ విధమైన అవగాహన కార్యక్రమాలు మన యువత సమాజం సమగ్ర అభివృద్ధికి సమానంగా ముఖ్యమైనవి" అని నొక్కిచెప్పారు.

సామర్థ్యంపెంపు పై శిక్షణ

ప్రజాశక్తి-కావలి: స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వారి ఆదేశాల మేరకు, బుధవారం కావలి పురపాలక సంఘం కౌన్సిల్ హాల్ లో కావలి మున్సిపాలిటీల పరిధి లోని మెప్మా ఆర్.పి.లకు ఒకరోజు సామర్థ్యాల పెంపు శిక్షణ కార్యక్రమం స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ వారు నియమించిన నాలెడ్జ్ పార్ట్నర్స్ అయిన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్‌గవర్నమెంట్ వారిచే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ జి. శ్రావణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ, ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘంలో ఎంతో కీలకమైనదన్నారు. వీటి గురించి క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుండి సంపద పొందవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ నిబద్ధతతో అభ్యసించాలని కోరారు. స్వచ్ఛఆంధ్ర, స్వచ్ఛ కావలిగా తీర్చిదిద్దాలంటే, అందరూ చెత్తను వేరుచేసి మున్సిపల్ సిబ్బంది వచ్చినప్పుడు వారికి2025న అందించాలన్నారు. ఈ విషయం లో అందరూ బాధ్యత వహిస్తే స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ కావలి గా తీర్చిదిద్దవచ్చు అని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం సందర్భంగా ఘన వ్యర్థాల నిర్వహణ తడి పొడి హానికర ప్లాస్టిక్ ఈ వేస్ట్ నిర్వహణ గురించి విరివిగా అవగాహన కల్పించి, వార్డులో ఏ విధంగా నిర్వహించాలి అనే అంశాల పై శిక్షణిచ్చామన్నారు. కార్యక్రమంలో పురపాలక సంఘ మెప్మా సి. ఎమ్. ఎమ్ భారతి సి. ఓ లు, సిబ్బంది, పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని ప్లాస్టిక్ ఫ్రీ జోన్ గా ప్రకటిస్తూ పోస్టర్స్ విడుదల చేశారు. ఈరోజు నుండి కార్యాలయం లో ప్లాస్టిక్ వాడరాదని ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్‌గవర్నమెంట్ సహకారం తో సిబ్బందికి స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

17వ వార్డులో వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :

దిత్వా తుపాన్ కారణంగా ఇటీవల వరుసగా వర్షాల కారణంగా 17వ వార్డు పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సర్దార్ ముందస్తు చర్యలు చేపట్టారు . ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు 17వ వార్డులో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించారు. వార్డులోని పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి వివిధ వ్యాధులకు మందుల పంపిణీ చేపట్టారు.. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో మున్సిపల్ చైర్ పర్సన్ గోపారం వెంకటరమణమ్మ మరియు కమిషనర్ గంగా ప్రసాద్ సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని తన వార్డులో ఏర్పాటు చేసినట్లు సర్దార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

మాట నిలబెట్టుకున్న 'కావ్య'.

ప్రజాశక్తి బిట్రగుంట

ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం బోగోలు మండలం ముంగమూరు గ్రామం నజరానా సాంబశివ పురం రోడ్డుకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి నిధులు విడుదల చేసినట్లు ముంగమూరు నీటి సంఘాల అధ్యక్షుడు ,టిడిపి సీనియర్ నాయకులు యన్న బత్తిన వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బోగోలు మండలం ముంగమూరు గ్రామ పంచాయతీ మజరా గ్రామం సాంబశివపురం గ్రామానికి పోవు రోడ్డు నడవలేని దుస్థితి లో ఉందని ఎన్నికల సమయంలో ఆయన దష్టికి తీసుకొని వెళ్లగా ఎన్నికలు అయిన తర్వాత రోడ్డుకు నిధులను మంజూరు చేస్తానని, ఇచ్చిన హామీ ప్రకారం సాంబశివపురం రోడ్డుకు రూ1,43,00,000-00లు నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు శాసన సభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి కి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

డాబా ప్రారంభం...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరు- ముంబై జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన జికె పంజాబీ డాబాను మాజీ కౌన్సిలర్ బొగ్గవరపు శ్రీకాంత్ నారా యణ వారి మిత్రబృందం నూతన డాబా ను ఏర్పాటు చేశారు. ఈ డాబా నూతన ప్రారం భోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన. టిడిపి పట్టణ అధ్యక్షులు తుమ్మల చంద్రారెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్య క్రమానికి ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి , టిడిపి సీనియర్ నాయకులు కేత విజయ భాస్కర్ రెడ్డి , ఏఎంసి వైస్ చైర్మన్ గుండాల బుజ్జిరెడ్డి, టిడిపి యువ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు , నెల్లూరు శివారెడ్డి, ఆత్మకూరు నాగయ్య, అగ్ర , పేపర్లు పాల్గొన్నారు.

22ఏ ను రద్దు చేయాలి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం:

22 ఏ చట్టం రద్దు చేయాలని ప్రభుత్వ అధికారులను పంచేడు గ్రామ రైతులు కోరారు. మండలంలోని పంచేడు గ్రామ పంచాయతీ కావేటిపాలెం పొలాల సరిహద్దులలో సుమారు 452 ఎకరాలలో 200 మంది రైతులు 22 ఏ చట్టాన్ని రద్దు చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పూర్వకాలంలో అప్పటి బ్రాహ్మణులు తమ పూర్వీకులకు దానం చేసిన పొలాన్ని ఇప్పటి దొడ్ల కుటుంబీకులు ఆలయ భూములంటూ చెప్పడం సరికాదని పంచేడు గ్రామ రైతులు వాపోతున్నారు. శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి ఈ భూములకు ఎటువంటి సంబంధాలు లేవని అప్పటి బ్రాహ్మణులు తమ పూర్వీకుల శ్రమకు బహుమతిగా ఇచ్చారని రైతులు చెబుతున్నారు. దొడ్ల కుటుంబ వంశస్థుడు దేవాలయానికి సంబంధించిన భూములుగా సృష్టించి ఆయన స్వాధీనపరచుకోవాలని చూస్తున్నారన్నారు. ఈ భూములు తాలూకా పత్రాలు తమ దగ్గర ఉన్నాయని మండల మండల అధికారులు కూడా పరిశీలించి భూములు రైతులకు సంబంధించినవిగా తేల్చారని రైతులు తెలిపారు. అధికారులు స్పందించి మా భూములు మాకు దక్కేతట్టుగా చూడాలని రైతులు కోరారు.

సంజయ్ కుటుంబానికి అండగా ఉంటాం

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు ఐటీడీపీ అధ్యక్షుడు గోచిపాతల సంజయ్ తల్లి గోచిపాతల స్నేహలత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. బోగోలు మండలం, బేతనీ యపేట గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. బుధవారం వారి నివాసంలో ఆదరణ, స్తుతి కూడిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకట కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్నేహ లత చిత్రపటానికి పూలమాల అర్పించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులు, బంధువులను పరామర్శిస్తూ వారి బాధను పంచుకున్నారు. మండల కన్వీనర్ మాలే పాటి నాగేశ్వరరావు, నాగులవరం వ్యవసాయ సహకార సంఘాల సొసైటీ చైర్మన్ చిలకపాటి వెంకటేశ్వర్లు, డైరెక్టర్ లక్కాకుల మాధవరావు, మాజీ సోమశిల చైర్మన్ కావలి కాలువ కండ్లగుంట మధుబాబు నాయుడు, సీనియర్ నాయకులు బోగిరి ప్రభాకర్,మాకా, ఫిలిప్, శ్యామ్ సుందర్, మహిళా నాయకురాలు అరుణమ్మ, పాల్గొన్నారు.

13న 6వతరగతి ప్రవేశపరీక్ష

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 6వ తరగతిలో ప్రవేశం పొందేందుకు డిసెంబర్ 13న ప్రవేశ పరీక్ష జరుగనున్నట్లు ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ కె పార్వతి తెలియజేశారు. జిల్లాలో 20కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు,ఈ పరీక్షకు 4174మంది విద్యార్థులు హాజరవుతున్నారు. పరీక్ష ఉదయం 11.30నుండి 1.30గంటల వరకు ఉంటుంది. విద్యార్థులు తమ హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకోవాలని తెలిపారు.

CHANGE OF NAME

I, Bharathi Musunuru (Old name), Residing at Nelaturu, Nellore - 524344, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as

VEMIREDDY BHARATHI

(New name)

W/o. Balakrishnareddy

Here by declare that both names are one and the same Person.

CHANGE OF NAME

I, MANASA POSIMREDDY (Old name), Residing at 5-17, Dhanalakshmipuram, Behind Union bank, Nellore - 524003, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as

MANASA DEVARAM

(New name)

W/o. RAKESH REDDY.

Here by declare that both names are one and the same Person.

In The Court of the I Addl. Senior Civil Judge : Nellore

I.P.No. 66 / 2025

Pabbisetty Suneetha,
W/o **Menta Anand** - Petitioner

Vs

1. Sannareddy Madhu Sudhan Reddy,
S/o **Ramakrishna Reddy,**
2. Duvvuru Raghu Rami Reddy,
S/o Late **Soma Sekhara Reddy,**
3. Pamuru Sudhakar Reddy,
S/o **Ramana Reddy,**
4. Katuru Ramanamma,
W/o **Venkataiah** - Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరు 1వ రెస్పాండెంట్‌ని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని మరియు 1వ రెస్పాండెంట్ 2వ రెస్పాండెంట్ పేరిటికి వ్రాయించి ఇచ్చిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా 1వ అయిటం ఆస్తి యొక్క రిజిష్టర్డు విక్రయ పత్రం తేది: 24-04-2025 డాక్యుమెంటు నెం.3687/2025 (ఎస్ఆర్ఓ, నెల్లూరు) మరియు 1వ రెస్పాండెంట్ 3వ రెస్పాండెంట్ పేరిటికి వ్రాయించి ఇచ్చిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా 2వ అయిటం ఆస్తి యొక్క రిజిష్టర్డు విక్రయ పత్రం తేది: 24-04-2025 డాక్యుమెంటు నెం.3686/2025 (ఎస్ఆర్ఓ, నెల్లూరు) ర్లు ను రద్దుపరచమని కోరుతూ పై తెలిపిన కోర్టులో క్రెడిటార్ I.P.No.66/2025ను దాఖలు చేసియున్నందున, సదరు క్రెడిటార్ ఐ.పి.పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే17-12-2025ది**న ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE

Item No:1 SPSR Nellore Dist. Nellore Registration Dist, Sub Registration Nellore, Nellore Municipal Corporation, Padarupalli Area, S.No:79/1B Ac.8.74 cents in which an extent of Ac. 3.25 cents lay out plots in which plot No. 12 an extent of 33 ankanams 24 square feet or 222.969 Square meters **bounded by :- East:-** 30" width layout road, **South:** land of Plot No. 21, **West:** land of Plot No. 11, **North:** 30" width layout road. In the above boundaried an extent of 33 ankanams 24 square feet or 222.969 Square meters with all easementary rights.

Item No:2 SPSR Nellore Dist. Nellore Registration Dist, Sub Registration Nellore, Nellore Municipal Corporation, Padarupalli Area, S.No:79/1B Ac.8.74 cents in which an extent of Ac. 3.25 cents lay out plots Rajula Lay out in which plot No. 21 an extent of 33 ankanams 24 square feet or 222.969 Square meters **bounded by : East:** 30" width layout road, **South:** land of Plot No. 44, **West:** land of Plot No. 22, **North:** land of Plot No. 12. In the above boundaried an extent of 33 ankanams 24 square feet or 222.969 Square meters with all easementary rights.

ఆర్.ఎన్.సునీత
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

దోమలు స్వైరవిహారం..

ప్రజాశక్తి-కోవూరు: పట్టణంలో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. కాలువల్లో పూడికలు సక్రమంగా తీయడంలేదు. దీంతో దోమలువిపరీతంగా ఉన్నాయి. ఇకనైనా సంబంధిత అధికారులు దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

In The Court of The Principal Senior Civil Judge : Nellore

I.P.No. 87 / 2025

Poluri Chamundeswari - Petitoner

Vs

1. Choppavarapu Kankadurga
2. Vemula Lakshmi Varaprasad
3. Nandanavanam Prabhakar
4. Pottella Purushotham
5. Rallabanda Manoj - Respondents

జనరల్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషనరు అయిన **Poluri Chamundeswari** దివాలా తీసినందున ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై కోర్టులో **I.P. No. 87/2025** ను పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు I.P. పిటిషన్‌లో ఎవ్వరికైనను ఎలాంటి ఆక్షేపణలు ఉన్న యెడల **తేది: 10-5-2026** న వాయిదా వేసియున్నారు. ఆరోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలసింది యావన్మందికి తెలియజేయడమైనది.

జి.వి.రమేష్ కుమార్, బి.కాం., బి.ఎల్.,
పిటిషనర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.

మహారాజశ్రీ ప్రొద్దుటూరు సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో

E.A.No.72/2024
EP.No. /2023
O.S.No. 49 /2012

1. ఎ. రహంతుల్లా (పోతి వారసులు)
2. ఎ.ఎస్. పీరు తండ్రి లేట్ ఎ. రహంతుల్లా, ముస్లిం, 23 సం॥లు డోర్ నెం. 24/528-1, గాంధీరోడ్డు, ప్రొద్దుటూరు టౌన్, కడప జిల్లా అండ్ వగైరాలు.

... పిటిషనరు/డిహెచ్ఆర్ఎస్

Vs.

3. షేక్ నజరుమే శారద భర్త లేట్ ఖాజామస్తాన్, 43 సం॥లు డోర్ నెం. 11-23-8, దంతవారి వీధి, కావలి టౌన్, నెల్లూరు జిల్లా.
4. షేక్. షెహనాజ్ **C/o** జనుల్, 39 సం॥లు డోర్ నెం. 22/180. వసంతపేట వీధి, ప్రొద్దుటూర్ టౌన్, వైఎస్ఆర్ కడప జిల్లా.

...3,4 రెస్పాండెంట్లు/ జెడిఆర్ నెం.3,4.

నోటీసు

పై నెంబరు పిటిషను 1వ రెస్పాండెంట్/ జెడిఆర్ నెం.1 అయిన షేక్. గౌసియా గారు గతించి నందున ఆమె తరుపున వారసులైన మిమ్మల్ని చేర్చకోరుచూ పిటిషన్ దాఖలు చేసి ఉంటున్నారు. అట్టి పిటిషన్‌లో 3,4 రెస్పాండెంట్లు/ జెడిఆర్ నెం. 3,4 అయిన మీరు హజరు అగుటకు గాను **07-01-2026**వ తేదీన వాయిదా ఉంటున్నది. సదరు వాయిదా నాడు పై కోర్టులో ఉదయం 10.30 ని॥లకు ఖుద్దున్న గానీ, వకీలు ద్వారా గానీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

వాయిదా తేదీ : 07-01-2026

//By Order of the Court//

శ్రీ జి. శ్రీనివాసులు, Bcom.,BL
అడ్వకేట్,
ప్రొద్దుటూరు

PUBLIC NOTICE

That my client Smt. **Mohammed Tasleem** W/o **Ali,** residing at Door No. 6-38, Baba Nagar, 2 nd Street, Ashok Nagar, Stonehous pet, Nellore Town, S.P.S.R.Nellore District, informing that Smt. Mohammed Tasleem had purchased the property from Sri. Kesamreddy Mohan Srikanth Reddy through Registered Sale Deed No. 3262/2018, dated 30.07.2018. That the said Sri. Kesamreddy Mohan Srikanth Reddy purchased the property from Sri. Sudanagunta Narayana Rao, rep., by his Sale Agreement cum General Power of Attorney Agents 1) Sri. Darusumalli Malakonda Reddy 2) Sri. Kurapati Venkata Ramana Reddy through Registered Sale Deed No. 2080/2012, dated 24.07.2012 and the said Sri. Sudanagunta Narayana Rao given Registered Sale Agreement cum General Power of Attorney Deed No. 7842/2010, dated 29.12.2010 to 1) Sri. Darusumalli Malakonda Reddy 2) Sri. Kurapati Venkata Ramana Reddy. That the said Sri. Sudanagunta Narayana Rao purchased the property from 1) Sri. Kakarlapudi Venkateswara Raju 2) Smt. Pusapati Sulochana 3) Sri. Pusapati Venkateswarlu Raju, rep., by their Sale Agreement cum General Power of Attorney Agents 1) Smt. Kolla Kasthuri 2) Sri. Vallamreddy Narasa Reddy through Registered Sale Deed No. 6072/2010, dated 27.09.2010. That the said Sri. Kakarlapudi Venkateswara Raju was given Registered Sale Agreement cum General Power of Attorney Deed No. 2791/2010, dated 31.05.2010 to Smt. Kolla Kasthuri and Smt. Pusapati Sulochana given Registered Sale Agreement cum General Power of Attorney Deed No. 3436/2010, dated 21.06.2010 and Sri. Pusapati Venkateswarlu Raju given given Registered Sale Agreement cum General Power of Attorney Deed No. 3437/2010, dated 21.06.2010 to Sri. Vallamreddy Narasa Reddy. That the said Sri. Kakarlapudi Venkateswara Raju purchased the property from 1) Sri. Chevuri Subba Rao 2) Sri. Gorrepati Sudhakar through Registered Sale Deed No. 4302/2006, dated 16.12.2006 regd on 18.12.2006 and Smt. Pusapati Sulochana purchased the property from 1) Sri. Chevuri Subba Rao 2) Sri. Gorrepati Sudhakar through Registered Sale Deed No. 3831/2006, dated 16.11.2006 and Sri. Pusapati Venkateswarlu Raju had purchased the property through Registered Sale Deed No. 3830/2006, dated 16.11.2006. The said Smt. Mohammed Tasleem W/o Ali was travelling from her house to Atmakur Bus Stand by Auto, while taking xerox copies at the same time at Atmakur Bus Stand she lost her original Registered Sale Deed No. 2080/2012, dated 24.07.2012, which is situated at Kavali Bit-1 Village, Kavali Municipality Area, Kavali Town, S.P.S.R. Nellore District. Then immediately she made searches in and around the locality, but in Vain. If anyone gets the above said documents, please return the same to my client or to the address given below.

SCHEDULE

S.P.S.R. Nellore Registration District, Kavali Sub Registar Office, Kavali Municipality Area, Kavali Town, 5 th Ward, Vegayagaripalem Road, near Door Nos. 5-20-12, 5-20-75, Kavali Bit-1 Village, Sy. No. 470 of land was divided into Lay-out plan plots, in it Plot No. 41 consisting 30 ankanams of vacant site, Plot No. 57 consisting 30 ankanams of vacant site, totaling to 60 ankanams or 480 sq. yards of vacant site **bounded by:- East :** 26 ft width Road – Dimension in the direction - 36'-39", **South :** Site in Plot No. 42, 56 – Dimension in the direction - 120'-39"-00, **West :** Road - Dimension in the direction - 36'-39", **North :** Site in Plot No. 40, 58– Dimension in the direction - 120'-39" Within these boundaries an extent of 60 ankanams or 480 sq. yards of vacant site and with all easement rights appurtenant thereto.

S.V. Vijaya Lakshmi, M.Com, B.L.,
Advocate
D.No.20-1-189, 1 st Floor, Potti Sriramulu Statue Centre, Mulapet, Nellore – 524003
Ph: **9866022728, 2306263**